# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 124 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం 28, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




శంషాబాద్‌లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్న 1962 సిబ్బంది

- రోజురోజుకు కుటుంబ పోషణ భారం
- అరకొర జీతమే సమయానికి రావు
- మూగ జీవాల సేవల్లో ప్రథమం జీతాల్లో అధమం
- 1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం

గద్వాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 27 (నమస్తే ఉదయం)

1962 వారు మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి




పశు వైద్య సంచార సిబ్బంది

రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవల వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.గత కొన్ని నెలలుగాప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగుల కుటుంబం పోషణ భారమైందని ఉద్యోగులు అందువలన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్ఆర్ఐ అనే సంస్థ సిబ్బందికి నిధులు సర్దుబాటు చేసిన ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో బకాయి పడ్డ జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. 1962 వాహనాల మందుకుడా నిండు కోవడం క్షేత్రస్థాయిలో మూగజీవుల అందలేదని పరిస్థితి వచ్చిందనిఆ సిబ్బంది వాపోతున్నారు. ఈ సమస్య ప్రభుత్వం వెంటనే తీర్చాలని జోగులాంబ గద్వాల్ జిల్లా సిబ్బంది డిమాండ్ చేశారు.



## విద్యార్థులు చనిపోతే గానీ స్పందించరా?

- వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా?
- నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారు
- ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం
- అధికారులకు పిల్లలు లేరా?
- మాగనూర్ ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టు సీరియస్

హైదరాబాద్,(నమస్తే ఉదయం):

నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా? అంటూ హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా సీరియస్ అంశమని సీజే ధర్మాసనం అభిప్రాయపడింది.

మిగతా.. 2లో



## అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- గౌతమ్ అదానీపై గందరగోళం..
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, నవంబర్ 27(నమస్తే ఉదయం):

అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే

మిగతా.. 2లో

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

**మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం**

**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి**

హైదరాబాద్, నవంబర్ 27(నమస్తే ఉదయం):

తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక



కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.


రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు

## మత మార్పిడి..

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 27(నమస్తే ఉదయం):

మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్



ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్ప డడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి



చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్ పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరి చినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన

మిగతా.. 2లో

## బీఆర్ఎస్ గురుకుల బాట

- ఈ నెల 30వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం
- గురుకుల, పాఠశాల విద్యను సంక్షోభంలోకి నెట్టిన రేవంత్ సర్కార్
- 11 నెలల్లో 48 మంది విద్యార్థుల మరణం. 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు
- పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి
- విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదు
- విద్యార్థులు చనిపోతున్న ఒక్క సమీక్ష కూడా నిర్వహించనీ ప్రభుత్వానికి ఉసురు తప్పదు
- గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ
- కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుంది
- ఈ నివేదిక అంశాలను సభలో లేవనెత్తనున్న బీఆర్ఎస్
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,(నమస్తే ఉదయం):

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా కొనసాగుతున్న మరణాలు విషాద సంఘటనల నేపథ్యంలో, ఆయా విద్యాసంస్థల్లో



నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరఫున గురుకుల బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న గురు కుల విద్యాసంస్థలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను కాలేజీలను పరిశీ లిస్తారన్నారు. ఈ గురుకుల బాట కార్యక్రమానికి ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ, ఎంపీ,

మిగతా.. 2లో

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

- అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు
- హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు
- స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్, నవంబర్ 27(నమస్తే ఉదయం):

రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్‌గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్‌గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, త్వరలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను



విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబా బాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్

మిగతా.. 2లో

## తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్

- డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి
- ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు
- తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఊపర్ శేర్వానీ- అందర్ పరేషానీ
- జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్(నమస్తే ఉదయం):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామిక ప్రభుత్వం వస్తుందని



ఆశించిన ప్రజలకు.. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలనే అబద్ధపు నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెట్టింది. తీరా అధికారంలోకి వచ్చాక ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి అగ్నిగుండంలో పడ్డట్లు మారింది.

కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో అబద్ధపు హామీల పునాదుల మీద కాంగ్రెస్

మిగతా.. 2లో


ఏడాది కాలంలో రూ.40,800 కోట్లు

## రైతులకు బాకీ

- రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోండి
- రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లు విడుదల చేసే మనసేదీ?
- 563 మంది రైతులు ప్రాణాలు కోల్పోయి నందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి?
- ఏడాదిగా రైతులను దగా చేసి, రైతు పండుగ పేరిట విజయోత్సవాలు జరపడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,(నమస్తే ఉదయం):

రైతు సంక్షేమం కోసం 54,280 ఖర్చు చేసినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటు. అందులో రూ. 27,486 కోట్లు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది, ఈ ప్రభుత్వం ఉన్నా ఖర్చు చేయాల్సిందే. రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లతో పాటు, ఈ రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోవాలి.



మిగతా.. 2లో

## విద్యార్థులు చనిపోతే గానీ
# స్పందించరా?

మొదటి పేజీ తరువాయి..

కాగా, ఫుడ్ పాయిజన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతే కానీ స్పందించరా? అంటూ హైకోర్టు సీజే ధర్మాసనం ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకని సీజే ప్రశ్నించారు.

హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? అంటూ ఆగ్రహించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారని చురకలు అంటించారు. అధికారులకు కూడా పిల్లలు ఉన్నారు కదా అని ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఉన్నత న్యాయస్థానం చెప్పింది. భోజన విరామం తర్వాత ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తామని హైకోర్టుకు ఏఏజీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ భోజనం వికటిస్తోందని హైకోర్టుకు చిక్కుడు ప్రభాకర్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. దేవుళ్ల మీద ప్రమాణం చేసి మరీ కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు. మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదు. రూ. 500 గ్యాస్ సిలిండర్ అడిగే దిక్కులేదు. ఉచిత బస్సు ప్రయాణం అరకొరగా నడిచినా ఆ భారమంతా మోసేది ఆర్టీసీ కార్పొరేషనే. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 3 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి బకాయిపడింది. రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే.. తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా లేదు.. రైతుబంధు ఊసులేదు.కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు. గృహ జ్యోతి కింద ఉచిత కరెంటు పేరుకు మాత్రమే.. మధ్యతరగతి ప్రజలు కరెంటు బిల్లుల మోతతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి. రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నరు.. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు. చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో నేడు తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణంగా మారింది. కనీసం భూమి వైపు చూసేందుకు ప్రజలకు ధైర్యం చాలట్లేదు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరు. డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి మారారు. రాష్ట్రంలో రోజుకు నాలుగిండ్లు కూల్చనిదే ఆయన నిద్రపోడు. పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. హర్యానాలో 50 శాతం పైగా ఓట్లతో బిజెపి గెలిచింది. మహారాష్ట్రలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అందని విధంగా స్వతహాగా 134 సీట్లు సాధించి, విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జార?ండ్, జమ్ము కశ్మీర్ లోనూ బిజెపి ఓటుశాతం మెరుగుడింది. 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని కలిపి స్వతహాగా కాంగ్రెస్ పార్టీకి 50 సీట్లు కూడా దాటలేదు. కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీ పట్ల ప్రజల విశ్వాసం పోయింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాల ప్రకటనలన్నీ ఉత్తర ప్రగల్భాలే అని ప్రజలు తిరస్కరించారు.

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రానున్నది బిజెపి ప్రభుత్వమే. బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది.. చేసేదే చెప్తుందని నిరూపితమైంది. భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. డిసెంబరు 15లో కులగణన పూర్తిచేసి జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

మూసీ ప్రక్షాళన జరగాల్సిందే. కాని నిబద్ధతతో వ్యర్థాలను మళ్లించేలా శుద్ధీకరణ పూర్తిచేయాలి. నిర్వాసితులకు సరైన న్యాయం చేసి మూసీ ప్రక్షాళన-సుందరీకరణ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ అన్నట్లుగా ఉంది.

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్దతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

# బీఆర్ఎస్ గురుకుల బాట

మొదటి పేజీ తరువాయి..

స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులకు సహకారం అందించాలని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ తరఫున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు. జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు గురుకుల విద్యా సంస్థలను సందర్శించి బాలిక సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని చెప్పారు.గురుకులాల్లో విద్యార్థులు మరణించడం, విషాహారం కారణంగా విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్న ఘటనలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు చావులకు ఈ ముఖ్యమంత్రేకారణమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్ర వ్యాప్తంగా 48 విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు.

విద్యాసంస్థల్లో ఉన్న దుర్భరమైన పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని...8 మంది అనుమానాస్పదంగా మృతి చెందారన్నారు. నలుగురు విషాహారం తిని...మరో 13 మంది ఆనారోగ్యంతో చనిపోయారన్నారు. అంతేకాకుండా గత ఏడాది కాలంలో 38సార్లు ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని చెప్పారు. 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన హాస్పిటల్ పాలు కాగా...నలుగురు విద్యార్థులు మరణించారన్నారు. వాంకిడి లో విషాహారం తిని శైలజ అనే విద్యార్థిని చనిపోయిన ఘటన మరవకముందే మహబూబ్ నగర్ జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగటం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవచ్చన్నారు.

ముఖ్యమంత్రికి పరిపాలన అనుభవం లేకపోవటం, కీలకమైన విద్యాశాఖను ఆయన తన దగ్గరే పెట్టుకొని నిర్లక్ష్యం చేస్తుండటం విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. మొదటి సంఘటన జరిగి నప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే ఇంత మంది విద్యార్థుల ప్రాణాలు పోయి ఉండేవి కాదన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఈ ముఖ్యమంత్రికి ఆ పిల్లల తల్లితండ్రులు కడుపుకోత కనిపించటం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఢిల్లీకి 28 సార్లు వెళ్లటానికి ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చనిపోతుంటే కనీసం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించాలన్న సోయి లేదా అని ఆయన ప్రశ్నించారు. పిల్లలకు సరైన అన్నం పెట్టటం, వారి బాగోగులు చూసుకోవటం కూడా చేతకాని దద్దమ్మ ప్రభుత్వమిదంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరితే బీఆర్ఎస్వి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని చెప్పారు. ఇది ప్రజాపాలన కాదు...విద్యార్థులను పొట్ట పెట్టుకుంటున్న పాపపు పాలన అని మండిపడ్డారు. విద్యార్థుల చావులను పట్టించు కోని ఈ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుందని అన్నారు. నిర్వహణ చేతకాక ఈ ప్రభుత్వం గురుకుల, పాఠశాల విద్యను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిం దని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదవుకు దూరం చేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ఇంత నిర్దయగా వ్యవహరి స్తున్నారన్నారు. ఇన్ని వరుస సంఘటనలు జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లైనా లేదా అని ప్రశ్నించారు. మొదటి సంఘటన జరిగినప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే విద్యార్థుల మరణాలు జరిగి ఉండేవి కాదన్నారు.

### గురుకుల బాట కార్యక్రమం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యయన కమిటీని ఏర్పాటుచేసిన కేటీఆర్

గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపారమైన అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని వేస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా సభ్యులుగా డాక్టర్ ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారామ్ యాదవ్, వాసుదేవ రెడ్డి ఉంటారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి విద్యా సంస్థల నిర్వహణ, అక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే గురుకుల బాటలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలతో పాటు కస్తూర్బా కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ కాలేజీలను సందర్శించనున్నారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు. కమిటీ ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7 వ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను సందర్శించి అక్కడి స్థితిగతులు, సౌకర్యాలను, పరిస్థితులను తెలుసుకోనుంది.

విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటోన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయనుంది. కమిటీ అందించే నివేదిక ఆధారంగా గురుకుల విద్యాసంస్థల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తామని కేటీఆర్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే వివిధ రూపాల్లో ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామ న్నారు.ఈ అంశాన్ని తాము రాజకీయం చేయాలని ప్రయత్నించటం లేదని చెప్పారు. విద్యార్థుల మరణాలను నివారించటం విఫల మవటం, వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతున్న దానిపై ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు
# మత మార్పిడి..

(మొదటి పేజీ తరువాయి)

సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్ డివిజన్ కర్క్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్‌సీ సర్టిఫికెట్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది.

తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్చినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

## ఏడాది కాలంలో రూ.40,800 కోట్లు రైతులకు బాకీ

మొదటి పేజీ తరువాయి..

ఏడాది పాలనలో రైతులను విజయవంతంగా దగా చేసినందుకు రైతు పండుగ అంటూ మూడు రోజుల విజయోత్సవాలు చేస్తున్నావా రేవంత్ రెడ్డి?

గొప్పగా చెప్పిన వరంగల్ రైతు డిక్లరేషన్ లోని 9 హామీల్లో ఒక్కటీ అమలు చేయనందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి? రుణమాఫీ ఎగ్గొట్టి, రైతు భరోసా బోగస్ చేసి, కనీస మద్దతు ధరకు పంట కొనుగోలు చేయకుండా రైతులను ఏడ్పిస్తున్నందుకు చేస్తున్నావా రేవంత్ రెడ్డి? మీ ఏడాది దుర్మార్గ పాలనలో 563 మంది రైతులు ప్రాణాలు కోల్పోయినందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి?చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మీరు ఏం చేసింది? కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు పథకానికి ఎగనామం పెట్టారు. నూటొక్క దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేస్తానని మోసం చేశారు. సగం మందికి మొండి చెయ్యి చూపారు.

24 గంటల నాణ్యమైన కరెంటు అందించలేక చేతులెత్తేశారు. పంటలకు మద్దతు ధర లేదు, అన్ని పంటలకు బోనస్ అసలే లేదు. కొనుగోలు కేంద్రాలు లేవుబీ అది పత్తి అయినా, ధాన్యం అయినా. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న భరోసా దిక్కులేదు. ఈ ఏడాది పాటు రైతులకు మీరు చేసిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు రైతు పండుగ నిర్వహించడం సిగ్గుచేటు. పైగా, ఏడాది పాలనలో రైతు సంక్షేమం కోసం 54,280 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉంది.

రైతు బీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల కోసం మీరు ఖర్చు చేసినా అని చెప్పిన రూ. 27,486 కోట్లు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు చేసింది. ఏ ప్రభుత్వం ఉన్నా చేయాల్సి ఉంటుందే. కానీ, కొత్తగా తామేదో రైతులకు చేసినట్లు డబ్బా కొట్టుకోవడం రైతులను మరోసారి మోసం చేయడమే. ఇదేనా కాంగ్రెస్ మార్కు మార్పు?

మీ మేనిఫెస్టో ప్రకారం రైతులకు పడిన బాకీ... రుణమాఫీ కింద దాదాపు 14,000 కోట్లు, ఖరీఫ్ రైతు బంధు కింద 7,500 కోట్లు, కౌలు రైతులకు మరో 3,000 కోట్లు, రైతు కూలీలకు 16,00 కోట్లు, అన్ని పంటలకు బోనస్ సుమారు 3,000 కోట్లు, అకాల వర్షాలకు గానూ పంట నష్టం సుమారు 11,700 కోట్లు (కేంద్రానికి రాష్ట్రం పంపిన రిపోర్టు) ఈ ఏడాది కాలంలో మొత్తం రూ. 40,800 కోట్లు రైతులకు బాకీ పడ్డారు. మీకు, మీ పార్టీకి రైతుల సంక్షేమం పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లతో పాటు, ఈ రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## అదానీని వెంటనే
# అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

- రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్.. కుడికన్ను రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ఫాంహౌస్ పాలన.. రేవంత్ రెడ్డి ఢిల్లీ పరిపాలన
- ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం
- కాంగ్రెస్ సంవత్సర కాలం పాలన- పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

## రేవంత్.. కాళేశ్వరం కాంట్రాక్టరు ఇచ్చిన డొనేషను
# ఎందుకు వాపసు చేయలే?

హైదరాబాద్,(నమస్తే ఉదయం):

ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని రేవంత్ రెడ్డి చెబుతుంటే.. ఒప్పందాల గురించి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తెలంగాణ ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదు? చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన డొనేషన్లను తిరిగి ఎందుకు ఇవ్వలేదు? కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విషపూరిత ఆహారం తిని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవు తున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో K-TAX వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం R-TAX వసూళ్లు చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయలు దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు.



బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే...నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అంటున్నది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకుల అక్రమాలపై విచారణ జరిపించి, దోషులను జైలుకు తరలిస్తామని చెప్పింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను వదలిపెట్టేది లేదంటూ ప్రకటించింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అక్రమాల్లో దొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని గత సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. కాళేశ్వరం కుంగింది.. కారకులెవ్వరో తెలిసింది.. కాంట్రాక్టర్లను వదలిపెట్టం.. విచారణ జరిపించి మంత్రులు, ముఖ్యమంత్రులెవ్వ రినైనా వదిలిపెట్టమని రేవంత్ రెడ్డి మాట్లాడారు. డ్రగ్స్ మాఫియా, మియాపూర్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును ప్రదర్శిస్తున్నది.

డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల వ్యవహారం, ఓటుకు నోటు కేసుతో సహా అనేక కేసుల్లో విచారణ సంఘాలు నత్తనడకన నడూస్తూ కాలం వెల్లదీస్తూ దాటవేసే ధోరణిలో వెళ్తున్నాయి. రాష్ట్రంలో అప్పులు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపించిన కేసీఆర్ పంథాలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. నాడు కేసీఆర్.. మూసీ సుందరీకరణ చేసి.. ట్యాంక్ బండ్‌ను కొబ్బరినీళ్లలా నింపుతామంటే.. నేడు రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, టీడీపీ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఫిరాయించి, కాంగ్రెస్ గుర్తుపై ఎంపీ టిక్కెట్ ఇచ్చింది. పాలన-పరిపాలన పరంగా చూస్తే మొత్తంగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే పంథా.

గతంలో లక్ష రూపాయల మేరకు రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ పార్టీ చెబితే.. రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఒట్టు మీద ఒట్టుపెట్టి గట్టెక్కేలా వ్యవహారం నడిపారు. రాష్ట్రంలో ఒక్క గ్రామంలో అయినా కనీసం ఒక్క రైతుకైనా బ్యాంకు నుంచి రుణ విముక్తుడు అయ్యాడని ప్రకటించిన దాఖలాలు లేవు. ప్రజల నుంచి భూసేకరణ విషయంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే తీరు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు, కుట్రలను ఎండగడుతాం. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల బండారాన్ని బట్టబయలు చేస్తాం. 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెలిబుచ్చుదామనుకుంటే వదిలిపెట్టే ప్రసక్తేలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పాలన- పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా? స్పష్టం చేయాలి.

గురువారం 28, ఆగస్టు 2023
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక


## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, నవంబరు 27(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం గురువారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం , చింతల్ మెట్, సులేమాన్ నగర్, పహడి, బాసిత్ బాబా నగర్, జలాల్ బాబా నగర్, ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ల పరిధిలోని రాజేంద్రనగర్, ఉప్పరపల్లి, బుద్వేల్, గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్, కడారి, శ్రీదేవి కాలనీ, వాదేయి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్, కాజ హాస్టల్, చింతల్ మెట్, భాషిద్ బాబా నగర్, గోల్డెన్ హెడ్స్ కాలనీ, ఈమాధ్ నగర్, ఖాయం నగర్, షరీఫ్ గార్డెన్, హాజీ గార్డెన్, చెస్మా, జన చైతన్య పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని రాజేంద్రనగర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.



### శివరాంపల్లిలో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం, చింతల్ మెట్, సులేమాన్ నగర్, పహడి, భాషిధ్ బాబా నగర్, జలాల్ బాబా నగర్, శ్రీదేవి హౌసింగ్ సొసైటీ కాలనీ, వాదేయి సులేమాన్ నగర్, గురువారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా చింతలపల్లి నర్సింలు

### అట్టహాసంగా షాద్నగర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరణ

**నవంబర్ 27,(నమస్తే ఉదయం):** మధ్యతరగతి కుటుంబంలో నుంచి అంచలంచలుగా ఎదిగి షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్‌గా నియమితులైన చింతలపల్లి నర్సింలు ఆనందం అవధులు దాటింది. బుధవారం షాద్ నగర్ పట్టణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ



ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న చింతలపల్లి నరసింహులు

ర్యాలీతో తరలివెళ్లారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతంలో తన వంతు కృషి చేసి పార్టీలో మంచి గుర్తింపు పొంది, వివాదరహితునిగా పేరొందిన నరసింహులుకు డైరెక్టర్ వరించడంతో తన అనుచర వర్గీయులతో సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ.. కార్యకర్తలు అభిమానులు భారీ నినాదాలు చేస్తూ ప్రమాణ స్వీకారోత్సవానికి ర్యాలీగా వెళ్లారు.

## ఈవీయంలు అత్యంత సురక్షితమైనవిగా సుప్రీంకోర్టు తీర్పు

### - జిల్లా ఎన్నికల అధికారి. బి.ఎం. సంతోష్


**గద్వాలజిల్లా ప్రతినిధి, నవంబర్ 27(నమస్తే ఉదయం):** భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఈవీయంలు అత్యంత సురక్షితమైనవిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈవియంలను ట్యాంపరింగ్ చేయొచ్చని పేర్కొంటూ మళ్ళీ బ్యాలెట్ పేపర్లకు అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, పీల్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కేసును కొట్టి వేస్తున్నట్టు తీర్పులు వెలువరించారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు విక్రమ్ నాథ్,



పి.బి. వరాలే ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్ ను కొట్టివేస్తూ సంచలన తీర్పును వెలువరించారన్నారు. నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్ట్ అని చెప్పడం, ఓటమి పాలైనప్పుడు మాత్రం ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తపరచడం సరికాదని న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వాసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు అందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు.

## నేడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

**రాజేంద్రనగర్, నవంబరు27(నమస్తే ఉదయం):**
ఈ నెల 28న ఉదయం 9 గంటలకు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు గల ఆయన విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ ప్రతనిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పి.కార్తీకరెడ్డి, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్రెడ్డి. పి.అర్చన జయప్రకాశ్, మోంద్ర సంగీత గౌరీశంకర్ తో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని నిర్వాహకులు కె. క్రిష్ణమాచారి, అడికె అర్జున్, బిక్షపతి, కోళ్లమీది యాదయ్య ముదిరాజ్, కె.రముగౌడ్, డి.సత్యనారా యణ ముదిరాజ్, కె.సత్యనారాయణగౌడ్, పుంజాల శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు.



### బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి : కొలన్ సుభాష్ రెడ్డి :

గురువారం ఉదయం 9 గంటల నుంచి జరిగే మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పాల్గొంటున్న సందర్భంగా పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆ పార్టీ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి అన్నారు.

### శివరాంపల్లి సర్వేనెంబర్ 23లో 500 గజాల

## ప్రభుత్వ స్థలం కబ్జాపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

**రాజేంద్రనగర్, నవంబరు27 (నమస్తే ఉదయం):**
శివరాంపల్లి సర్వే నెంబర్ 23లో 500 గజాల వరకు కబ్జా చేసిన సాంబ అంజనేయులు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతు బుధవారం అదే బస్తీకి చెందిన ఎం. ప్రభాకర్ రెడ్డి, పి.జీవన్ దాస్, నాగని సురేశ్‌లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను ఆయన కార్యాలయంలో కలని ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, శివరాంపల్లిలో ప్రభుత్వ స్థలం కబ్జా అయిందని రాజేంద్రనగర్ తహసీల్దార్, రం గారెడ్డి జిల్లా కలెక్టర్ కు పలు మార్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సాంబ అం జనేయులు ఎన్. సంధ్య పేరుతో 2015లో 244 గజాలు, 2016లో 169 గజాల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి క్రమబద్ధీకరించుకున్నాడన్నారు. అదే కాకుండ మరో 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కూడా సాంబ అంజనేయులు ఆక్రమించుకుని ప్రహరీగోడ నిర్మాణం చేశాడన్నారు. ఈ స్థలాలపై పూర్తి స్థాయి విచారణ చేసి సాంబ అంజనేయలు స్వాధీనం లో ఆయన



క్రమబద్ధీకరించుకున్న స్థలం కంటే ఎక్కువ స్థలం ఉంటే దానిని అంగన్వాడీ కేంద్రానికైన. పాఠశాలకైన, కమ్యూనిటీ హాల్ భవనానికైన కేటాయించాలని కోరారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు కు ఐదు సార్లు ఏర్యాదు చేసినా ఆయన స్పందించడం లేదన్నారు. దీనిపై హైడ్రా కమిషనర్ స్పందించి సాంబ అంజనేయులు స్వాధీనంలో ఉన్న స్థలం ఆయన క్రమబద్ధీకరించుకున్న స్థలం కంటే ఎక్కువగా ఉంటే దానిని తీసుకుని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలన్నారు.

హైడ్రాక్ కమిషనర్‌కు సమర్పించిన ఫిర్యాదు పత్రాన్ని చూపిస్తున్న ప్రభాకర్ రెడ్డి

## కామ్రేడ్ పోటు ప్రసాద్‌కి విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ నాయకులు

### ఘన నివాళులు అర్పించిన ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి జర్పుల శివ నాయక్

**రాజేంద్రనగర్, నవంబర్ 27(నమస్తే ఉదయం):** సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ హఠాన్మరణంతో ఇంద్రానగర్ లో శాఖ కార్యదర్శి రామస్వామి ఆధ్వర్యంలో బాలాపూర్ మండల సిపిఐ పార్టీ నేతలు పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, జర్పుల శివనాయక్ లు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ ఈరోజు ఉదయం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. కష్టజీవులకు



పోటు ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

అండగా విద్యార్థి దశ నుంచి విప్లవ భావాలకు ఆకర్షితులై తను తన కుటుంబం పూర్తిగా భారత కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం గిరిజనుల హక్కుల కోసం వెనకబడిన వర్గాల కోసం పీడిత తాడిత దళిత వర్గాల అభ్యున్నతి కోసం కష్టజీవులకు అండగా కమ్యూనిస్టు బాట సరైన మార్గమని నమ్మి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలకు పార్టీ తరఫున ఎంతో సేవ చేశారన్నారు. అసమానతలు లేని సమాజం కావాలని చివరి వరకు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన పోటు ప్రసాద్ ఆశయాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, ముత్యాలు, హనుమంతు, రాములు, చెన్నయ్య ,భాస్కర్, వీరస్వామి, నాగరాజు, శీను, నాగమ్మ పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఆర్గానిక్ పెస్టిసైడ్ ఆవిష్కరణ

### ఆర్గానిక్ పెస్టిసైడ్ ను ఆవిష్కరిస్తున్న విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురాం రెడ్డి

**రాజేంద్రనగర్, నవంబర్27(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలోని (%ాజీూాఖ%) అగ్రికల్చర్ హబ్ లో జీపీ ఏవెన్స్ సంస్థ తయారు చేసిన థ్రిప్స్ క్లియర్ అనే ఆర్గానిక్ మేటబొలైట్ సర్ఫ్యాక్టంట్ ను పీజేటీఏయూ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ రఘురాం రెడ్డి, డిక్కీ జాతీయ అధ్యక్షుడు నర్రా రవి కుమార్, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కె. రాములు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "కడు పేదరికంలో పుట్టి, అనేక కష్టాలను ఎదుర్కొని ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ చేసిన డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ నరేంద్ర కుమార్ లు నల్ల తామర పురుగు వల్ల మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి చలించి జీపీ అవెన్స్ అనే సంస్థను స్థాపించి థ్రిప్స్ క్లియర్ అనే ఆర్గానిక్ మేటబొలైట్ సర్ఫ్యాక్టంట్ ను తయారు చేయడం రైతులకు మేలు చేసే విధంగా ఉంది. దాదాపు మూడు సంవత్సరాలుగా అనేక పరిశోధనలు చేసి ఈ పెస్టిసైడ్ ను అభివృద్ధి చేసినందుకు వారిని అభినందిస్తున్నాం. వారు కనిపెట్టిన పెస్టిసైడ్ ను ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో వివిధ స్థాయిల్లో ల్యాబోరేటరీ, క్షేత్ర స్థాయిలో పరీక్షలు చేసి దీన్ని నిర్ధారించాం. ఇది రైతులకు మేలు చేసే విధంగా ఉంది. రైతులు దీన్ని రైతులు తప్పకుండా ఆదరించాలని"



అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజి హబ్ ఎండి డా. కల్పనా శాస్త్రి, సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె శైలజ, ఏజి హబ్ సీఈఓ విజయ్, సీసీఎంబి సైంటిస్ట్ డా. రాంజీ, ఐకెపి ఇన్నోవేషన్ మేనేజర్ దేదీప్య, ఉస్మానియా యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అధ్యాపకుడు డా.మంచాల లింగస్వామి, వివిధ జిల్లాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.








ఎన్ సి సి వార్షికోత్సవములు విద్యార్థులతో కలెక్టర్ సంతోష్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### - జిల్లా కలెక్టర్ బియం సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27(నమస్తే ఉదయం):**
విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సామాజిక సేవ కలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 77వ ఎన్ సి సి వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ హాజరయ్యారు. ఎన్ సి సి విద్యార్థులను కవాతు, గౌరవ వందనంతో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి కాంతమ్మకు ఘన స్వాగతం పలికి అతిథులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక విద్యార్థిని విద్యార్థులు కలిగిన పాఠశాల అని, ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ఎన్ సి సి యూనిట్లు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు అయ్యేలా తయారు చేయడానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్ సి సి విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్ సి సి ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశం దేశ రక్షణలో భాగంగా త్రివిధ దళాలకు అనుబంధంగా పాఠశాల స్థాయిలో యూనిట్లను ఏర్పాటు చేసి వారికి కర్తవ్యం, ఐక్యమత్యం, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్ది దేశ సంఘటిత శక్తులలో ఒకటిగా ఉండటానికి కృషి చేయాలని, యుద్ధ సమయాలలో రెండవ రక్షణ శ్రేణిగా సేవలు అందించడం మరియు వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మీరు కూడా జీవితంలో ఉత్తమ పౌరులుగా తయారై సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. మీ లక్ష్యాలను మరవకుండా నిరంతరం సాధనతో విజేతలు కావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఇంటర్ డిగ్రీ కాలేజీలలో కూడా ఎన్ సి సి యూనిట్లను ప్రారంభించాలని విద్యార్థులందరూ అందులో పాల్గొనేటట్లు చూడాలని ఆయన అన్నారు. మీకు భవిష్యత్ లో ఎన్ సి సి కోట కింద ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మరుగుదొడ్లకు గాను లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య, సి టీ ఓ రాముడు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, పూర్వపు ఎన్ సి సి ఆఫీసర్లు, సెక్యూరిటీ ఆఫీసర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గోదారి గట్టుపైన వెంకటేష్‌తో ఐశ్వర్య

విక్టరీ వెంకటేష్ ఎక్స్-కాప్ గా నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్ ని సూచిస్తుంది. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల రిరిక్స్ రాశారు. సాంగ్ పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. పౌర్ణమి ఆకాశంలో అందంగా వుంది, అద్భుతమైన సెట్టింగ్స్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్‌ని ఆస్వాదిస్తున్న జంట ఆకట్టుకుంది.



## 55వ ఐఎఫ్‌ఎఫ్‌ఐలో 'మా కాళి'

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్ కమింగ్ మల్టీ లింగ్వల్ మూవీ 'మా కాళి' 55వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఆఫ్ ఇండియా వరల్డ్ ప్రీమియర్ కి గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్‌తో పాటు నిర్మాత శ్రీమతి వందనా ప్రసాద్, దర్శకుడు విజయ్ యెలకంటి, లీడ్ యాక్టర్ అభిషేక్ సింగ్, డిజిపి గోవా పోలీస్ అలోక్ కుమార్ ఐపిఎస్ హాజరయ్యారు. మా కాళి ప్రీమియర్ ప్రేక్షకులు, ప్రముఖుల నుంచి స్టాండింగ్ ఒవేషన్ అందుకుంది. భారతీయ చరిత్రలో చెరిపివేయబడిన అధ్యాయం ఆధారంగా, మా కాళి శక్తివంతమైన కథ, ప్రభావవంతమైన పెర్ఫార్మెన్స్ లతో బెంగాల్‌లోని అన్‌టోల్డ్ చాప్టర్స్ ని ప్రజెంట్ చేస్తోంది. కలకత్తా, నోఖాలీలో జరిగిన క్రూరమైన నరమేధ రక్తపాత సత్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశ విభజనకు దారితీసిన డైరెక్ట్ యాక్షన్ డే వెనుక ఉన్న సత్యాన్ని ముందుకు తీసుకురావాలనేది మా కాళి లక్ష్యం.

## చీరాలలో 'వీకెండ్'

వి ఐ పి శ్రీ హీరో గా, ప్రియా దేశపాగ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం, వీకెండ్. ఖడ్గధార మూవీస్ బ్యానర్‌లో ఐ డీ భారతీ నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి బీ రాము రచయిత మరియు దర్శకులు. ఒక పక్కా కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న వీకెండ్ సినిమా షూటింగ్ నేడే మొదలైంది. దర్శక నిర్మాతల ఆధ్వర్యంలో చీరాల లోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఎన్ ఆర్ ఐ లేళ జయ గారు మొదట కెమెరా రోల్ చేయగా, సీనియర్ ఆర్టిస్ట్ అజయ్ ఘోష్ గారు మొదట క్లాప్ కొట్టారు. షూట్ మొదలు పెట్టిన అనంతరం ఈ సినిమా యొక్క మొదటి షెడ్యూల్ అంతా చీరాల లోనే జరగబోతుందని చిత్ర దర్శక నిర్మాతలు పేర్కొన్నారు.

# నేను సెకండ్ హ్యాండా?

సిటాడెల్ వెబ్‌సిరీస్‌లో భాగంగా సమంత గత కొద్ది రోజులుగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న విషయం తెలిసిందే. తన జీవితంలో జరిగిన అనేక విషయాలపై తరచుగా గుర్తు చేసుకుంటూ కాస్త ఎమోషనల్ అవుతున్నారు సామ్. విడాకులు తీసుకోవడం.. మయోసైటిస్ బారినపడటం.. వంటి క్లిష్టమైన పరిస్థితుల కోసం సందర్భం వచ్చినప్పుడల్లా మాట్లాడుతున్నారు. తాజాగా మరో ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు సామ్. విడాకుల సమయంలో తనకు సంబంధించిన ఎన్నో అవాస్తవాలు చాలామంది ప్రచారం చేశారని సమంత ఆవేదన వ్యక్తం చేశారు. అవి అబద్ధాలు కాబట్టి వాటి గురించి ఎప్పుడూ మాట్లాడాలని అనుకోలేదని తెలిపారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కొందరు స్నేహితులు, కుటుంబ సభ్యులు మంచి మద్దతు పలికారని చెప్పారు. విడాకుల సమయంలో తాను చాలా ట్రోల్స్ ఎదుర్కొన్నానని తెలిపారు. ఓ ఇద్దరి మధ్య రిలేషన్ బ్రేక్ అయితే అనేక మంది అమ్మాయిలనే నిందిస్తారని బాధపడ్డారు. మనం అలాంటి సమాజంలో బతుకుతున్నామని చెప్పారు. ముఖ్యంగా విడాకుల అయిన తర్వాత అమ్మాయిలకు సొసైటీ కొన్ని ట్యాగ్స్ తగిలిస్తుందని సమంత వ్యాఖ్యానించారు. సెకండ్ హ్యాండ్, ఆమె జీవితం వేస్ట్, యూజ్డ్ అని అంటారని తెలిపారు. అలా ఎందుకు చేస్తారో తనకు ఇప్పటికే అర్థం కావడం లేదని అన్నారు. అలాంటి మాటలు సదరు అమ్మాయి, వాళ్ల



ఫ్యామిలీని ఎంతో బాధపడేలా చేస్తాయని చెప్పారు. ఆ తర్వాత తన పెళ్లి గౌను రీమోడల్ చేయించిన విషయంపై మాట్లాడారు. ఆ సమయంలో చాలా బాధపడినట్లు తెలిపారు. మ్యారేజ్ గౌను రీడిజైన్ చేయించి.. తాను రివెంజ్ తీర్చుకోవాలని అనుకోలేదని తెలిపారు సమంత. లైఫ్ లో జరిగిన విషయాలు దాచుకోవాలని అనుకోవడం లేదని చెప్పారు. ఎన్నో కష్టమైన స్టేజీలు దాటుకుని ఇక్కడి వరకు వచ్చానని పేర్కొన్నారు. అది తన స్ట్రెంత్ కు ఒక నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం తాను చాలా హ్యాపీగా ఉన్నట్లు వెల్లడించారు.



## 'ఒసేయ్ అరుంధతి' టీజర్


వెన్నెల కిషోర్, మోనికా చౌహాన్, కమల్ కామరాజు, చిత్రం శ్రీను ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి'. విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో పద్మ నారాయణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి గూడూరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. పెళ్లైన హీరోయిన్ అనుకోని పరిస్థితుల్లో భర్తను హత్య చేస్తుంది. శవాన్ని దాచి పెట్టి పారిపోవటానికి ప్రయత్నిస్తుందని అర్థమవుతుంది. శవాన్ని వెతికే క్రమంలో పోలీసులు ఓ తాగుబోతు సహా అనుమానం ఉన్న కొందరిని అరెస్ట్ చేస్తారు. ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా సినిమాను తెరకెక్కించారు. టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతుంది. కథ ఎలాంటి మలుపులు తీసుకుంది.. ఇంతకీ హీరోయిన్ తన భర్తను ఎందుకు చంపింది.. అనే విషయాలు తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.



### నా కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ

# 'రాబిన్‌హుడ్' : హీరో నితిన్

హీరో నితిన్ మచ్-అవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హై బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా జరుగుతున్నాయి. టీజర్, ఫస్ట్ సింగిల్- వన్ మోర్ టైమ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా టీం ఫస్ట్ కనెక్ట్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. హీరో నితిన్ మాట్లాడుతూ.. రాబిన్‌హుడ్.. నేను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్. 'భీష్మ' మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్ గా బిలీవ్ చేస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమాతో మా పెయిర్ హిట్ పెయిర్ అనిపించుకుంటుందని స్ట్రాంగ్ గా నమ్ముతున్నాను. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత మంచి సాంగ్స్ ఇచ్చిన జీవి ప్రకాష్ కి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ నవీన్, రవి లేకపోతే ఈ సినిమా ఇంత రిచ్, ఇంత గ్రాండ్ గా వచ్చేది కాదు. నా కెరియర్ లోనే ఇది హయ్యెస్ట్ బడ్జెట్ సినిమా. ఒక విషయం కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. డిసెంబర్ 25 నాడు రాబిన్‌హుడ్ నిర్మాతలు పెట్టిన డబ్బుని రెంట్టింపుతో సహా మీనుంచి దోచుకొని వారికి ఇస్తాడు. గ్యారెంటీ గా చెబుతున్నా. ఈ క్రిస్మస్ మాదే. థాంక్ యూ' అన్నారు.



## 'శ్రీ గాంధారి'గా హన్సిక

హారర్ చిత్రాలపై ఆడియెన్స్‌కి ఎప్పుడూ ఓ అంచనాలుంటాయి. ఈ మధ్య నవ్విస్తూనే భయపెట్టించే చిత్రాలు ఎక్కువగా వస్తున్నాయి. హారర్ జానర్ ఎప్పుడూ ఎవర్ గ్రీన్‌గానే ఉంటుంది. ఈ క్రమంలోనే అందాల తార హన్సిక 'శ్రీ గాంధారి' అంటూ భయపెట్టించేందుకు వస్తున్నారు. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. ఇక ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు. హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె 'గంధర్వ కోట' పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి ఈ కోటలో ఎన్నో రహస్యాలుంటాయి. ఆ రహస్యాల్ని ఎలా బయటకు తీసుకు వచ్చారు? అన్నది కథ. గతంలోనే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ట్రైలర్‌లో హన్సిక లుక్స్, యాక్టింగ్ చాలా కొత్తగా అనిపించాయి. ఇతర ఆర్టిస్టుల లుక్స్, వేరే భాషల్లో చెప్పిన డైలాగ్స్ ఆసక్తి రేకెత్తిస్తాయి.



## అల్లరి నరేష్ 'టర్నింగ్ పాయింట్'

వైవిధ్యమైన కథలతో ఆకట్టుకునే కథానాయకుడు త్రిగుణ్ (అదిత్ అరుణ్) హీరోగా, హెబ్బాపటేల్, ఇషాచావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా స్వాతి సినిమాస్ పతాకంపై సురేష్ దత్తి నిర్మిస్తున్న చిత్రం 'టర్నింగ్ పాయింట్'. ఈ చిత్రానికి కుహన్ నాయుడు దర్శకుడు. బుధవారం ఈ చిత్రం టీజర్‌ను వెర్సటైల్ కథానాయకుడు అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 'టర్నింగ్ పాయింట్ టీజర్ అందర్ని ఇంప్రెస్ చేసే విధంగా ఉంది. ఈ చిత్రం కథానాయకుడు త్రిగుణ్ మంచి కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ చిత్రంతో అతని కెరీర్‌కు కమర్షియల్ సక్సెస్‌తో టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందను కుంటున్నాను. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధించి, చిత్ర టీమ్ అందరికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ " క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న మా చిత్రం టీజర్‌ను నరేష్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. చిత్రంలోని ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా అలరించే విధంగా వుంటాయి. మర్డర్ మిస్టరీకి సంబంధించిన సస్పెన్స్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంగేజ్ చేస్తాయి.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733